## ఇంటింటికి మంచినీటి కుళాయిల స్కీమునకు శంకుస్థాపన




**దర్శి,ఏప్రిల్28 అక్షర టైమ్స్:** దర్శి మండలం, తానం చింతల గ్రామం లో జల జీవన్ మిషన్ కార్యక్రమం లో బాగంగా ఇంటింటికి మంచినీటి కుళాయిల స్కీము నకు దర్శి నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ శంకుస్థాపన చేసినారు. ఈ కార్యక్రమం లో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, సానే సుబ్బయ్య, ఆర్డబ్ల్యూఎస్ డిఈ, ఏఈ, తానం చింతల గ్రామ టిడిపి నాయకులు, కోమిరిశెట్టి కోటయ్య, సందు రామయ్య, మహిళలు, నియోజకవర్గం లోని వివిద హెూదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డులో రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ చేసిన చీఫ్ విప్ జీవి





**వినుకొండ,ఏప్రిల్28.అక్షర టైమ్స్:** వినుకొండ పట్టణంలోని మార్కెట్ యార్డులో రైతులకు రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు పాల్గొన్నారు. చీఫ్ విప్ జీవి మాట్లాడుతూ, ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపడుతోందని, అందులో భాగంగానే ఈ రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ కార్యక్రమం జరిగిందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ యంత్ర పరికరాలు వ్యవసాయ పనులను సులభతరం చేయడమే కాకుండా, రైతుల ఆదాయాన్ని పెంచడానికి కూడా సహాయపడతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు, జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్, వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## ఒంగోలు జీజీహెచ్ సూపరిండెంట్ గా డాక్టర్ సుబ్రహ్మణ్యం

**ఒంగోలు,ఏప్రిల్28.అక్షర టైమ్స్:** ఒంగోలులోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జీజీహెచ్) సూపరింటెండెంట్ గా డాక్టర్ సుబ్రహ్మణ్యం నియమితులయ్యారు. ఈమేరకు ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రిన్సిపాళ్లు, జీజీహెచ్ సూపరింటెండెంట్ల బదిలీలు ఆదివారం జరిగాయి. కొందరికి ఉద్యోగోన్నతులు లభించాయి. ఇప్పటి వరకూ విశాఖపట్నం మెడికల్ కళాశాలలో ఎండోక్రైనాలజీ విభాగంలో ప్రొఫెసర్గా పనిచేస్తున్న సుబ్రహ్మణ్యంను ఉద్యోగోన్నతిపై ఒంగోలుకు బదిలీ చేశారు. ప్రస్తుతం ఇక్కడ సూపరింటెండెంట్ గా ఉన్న డాక్టర్ టి. జమునకు కడప ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ గా స్థానచలనం కల్పించారు.

## మున్సిపాలిటీ అభివృద్దే ధ్యేయం
## మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్




**కనిగిరి,ఏప్రిల్28.అక్షర టైమ్స్:** కనిగిరి మున్సిపాలిటీని అభివృద్ధి పదంలో నడిపించే విధంగా పనిచేస్తున్నామని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని దేవాంగనగర్ అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మాణం కొరకు గతంలో 80 లక్షల రూపాయలు మంజూరు చేయగా నిర్మాణం జరిగి పూర్తి కాక, అసంపూర్తిగా ఉండగా నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా మరల 38 లక్షలు మంజూరు చేసి అర్బన్ హెల్త్ సెంటర్ ను పూర్తి చేసే విధంగా పనులు చేపట్టామన్నారు. అలాగే 15 వ ఆర్థిక సంఘం నిధుల నుండి అర్బన్ సెంటర్ వరకు ఇరువైపులా డ్రైనేజీ కాలువలు కొరకు 11 లక్షల 15 వేలు, సీసీ రోడ్డు కొరకు 21, 60 వేలు మంజూరు కాగా స్థానిక శాసనసభ్యుల సహకారంతో ఆ యొక్క నిధుల పనులకు టెండర్లు పిలిచి త్వరలో పనులు పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయా శాఖ సిబ్బందిని చైర్మన్ ఆదేశించినారు. అలాగే ఐదవ వార్డ్ లోని బేరి పుల్లారెడ్డి ఇంటి ఎదురు సందు రోడ్డు యొక్క ఇరువైపులా డ్రైనేజీ కాలువలకు 15 వ ఆర్థిక సంఘం నుండి మంజూరైన 29 లక్షల పనిని త్వరలో టెండర్లు పిలిచి పని పూర్తి చేస్తామన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వము నుండి త్వరలో నిధులు పొంది మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ తో పాటు ఏ ఈ లు కోటేశ్వరరావు, మాధవ, వర్క్ ఇన్స్పెక్టర్ సరిపుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పనపై వర్క్ షాప్




**ఒంగోలు,ఏప్రిల్28.అక్షర టైమ్స్:** బ్యూరో నియోజక వర్గ స్థాయి పరిస్థితులను, వనరులను పూర్తిగా అధ్యయనం చేసి, వాటికి తగ్గట్టుగా సృజనాత్మకంగా ఆలోచించి, ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందేలా నియోజక వర్గ స్థాయి విజన్ ప్లాన్ ను రూపొందించడంలో ప్రత్యేక దృష్టి



సారించాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా సూచించారు. సోమవారం ఒంగోలులోని ఎన్జిఓ హెూమ్ లో స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ లో భాగంగా నియోజక వర్గాల విజన్ డాక్యుమెంట్ రూపకల్పన మరియు ముఖ్య నిర్దేశిత లక్ష్యాలపై ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు (నెల్లూరు) జిల్లాలకు సంబంధించి ఏర్పాటు చేసిన వర్క్ షాప్ లో జిల్లా కలెక్టర్ క ఏ. తమీమ్ అన్సారియా పాల్గొని మాట్లాడుతూ, స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ లో భాగంగా జిల్లా విజన్ ప్లాన్ ను రూపొందించడం జరిగిందన్నారు. ప్రస్తుతం నియోజక వర్గాల వారీగా విజన్ డాక్యుమెంట్ ను తయారు చేయుటకు అవసరమైన శిక్షణ ఇచ్చుటకు ఈ రోజు వర్క్ షాప్ ను నిర్వహించడం జరుగుచున్నదన్నారు. ఒక నియోజకవర్గం లో రానున్న సంవత్సరాల కాలంలో ఏ సెక్టార్ లో అభివృద్ధి, వృద్ధి రేటు ఎలా ఉంటుంది, వాటిని ఎలా అభివృద్ధి చేయాలన్న అంశాలపై నియోజక వర్గాల వారీగా యాక్షన్ ప్లాన్ ను రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. అందులో భాగంగా నియోజక వర్గాల యాక్షన్ ప్లాన్ రూపకల్పనకు అవసరమైన శిక్షణా కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పది సూత్రాలను ప్రతి ఒక్కరు క్షుణ్ణంగా తెలుసుకుని అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ వర్క్ షాప్ లో ప్రభుత్వం నిర్దేశించిన పది సూత్రాలతో పాటు ప్రైమరీ, సెకండరీ, సర్వీస్ తదితర వివిధ సెక్టార్ల పై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. నియోజక వర్గ స్థాయి పరిస్థితులను, వనరులను పూర్తిగా అధ్యయనం చేసి, వాటికి తగ్గట్టుగా సృజనాత్మకంగా ఆలోచించి, ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందేలా నియోజక వర్గ స్థాయి ప్రణాళికలను రూపొందించడంలో ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ వర్క్ షాప్ లో ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాల సిపిఓలు వెంకటేశ్వర రావు, రఘురామయ్య, ప్లానింగ్ డిపార్ట్మెంట్ సలహాదారు సీతాపతి, రెండు జిల్లాలకు చెందిన నియోజక వర్గాల ప్రత్యేక అధికారులు, సివిఎపి స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసిన ప్రకాశం జిల్లా అధికార ప్రతినిధి గోగులమూడి లింగారెడ్డి



**కురిచేడు,ఏప్రిల్28 అక్షర టైమ్స్:** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం తాడేపల్లిలో సోమవారం జరిగిన పార్టీ జిల్లా అదికార ప్రతినిధుల సమావేశంలో పాల్గొని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామ కృష్ణా రెడ్డి ని కలిసి ప్రకాశం జిల్లాలో రైతులు పొగాకు పంటకు గిట్టుబాటు ధరలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, పొగాకు పంటకు గిట్టుబాటు ధర లభించేవిధంగా చేసి రైతుల వద్ద నిల్వ ఉన్న పొగాకు పంటను కొనుగోలు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని ప్రకాశం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గోగులమూడి లింగారెడ్డి కోరారు. అలాగే కష్టపడి పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు తగిన గుర్తింపు నివ్వాలని, కార్యకర్తలకు సభ్యత్వాలు ఏర్పాటు చేసి మెరుగైన ఇన్సూరెన్స్ పాలసీని ప్రవేశ పెట్టాలని ఆయన కోరారు. స్పందించిన సజ్జల జగనన్న దృష్టికి తీసుకవెళ్ళి 2.0 ను కార్యకర్తల కోసం బలంగా తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. సజ్జలను కలసిన వారిలో ప్రకాశం జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అదికార ప్రతినిధి గోగులమూడి లింగారెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ కోలా సంతోష్ కుమార్, అంకె గోపాలకృష్ణ ఉన్నారు.



www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
ప్రకాశం, బాపట్ల, పల్నాడు జిల్లా


# పరిధి దాటని తెలుగు కవిత



నేటి తెలుగు కవిత్వాన్ని ఐదారు దశాబ్దాల కిందటి కవిత్వంతో పోల్చి చూస్తే, అందులో చెప్పుకోదగిన పరిణతి ఏర్పడిందన్నది వాస్తవమే. అయితే, దానికి కారణం చాలావరకు కాలానుగతమైనదే అని చెప్పాలి. సంప్రదాయ రచనారీతి నుంచి పక్కకు తొలగి, అభివ్యక్తి విధానంలో కొత్తదనం, ఔన్నత్యం సాధించడమన్నది ఇతర భారతీయ భాషల్లో ఎలా జరిగిందో తెలుగులో కూడా అలానే జరిగింది. అయినా ఇది సంతోషించదగిన విషయమే. కానీ, తెలుగు కవిత్వంలో వస్తువైవిధ్యం, శిల్పవైవిధ్యం పెరగాలి. ఈ రెండు వైవిధ్యాలు ఇప్పుడు లేవా? అని ప్రశ్నిస్తే ఎందుకు లేవు, ఉన్నాయి. కానీ, అవి ఒక పరిమితికి లోబడి వృత్తపరిధిని దాటలేకపోతున్నాయి, అన్నది సమాధానం. ఇతర భాషల్లోని కవిత్వంలో చోటుచేసుకుంటున్న వస్తుశిల్పాల్లోని వైవిధ్యాన్ని పరిశీలిస్తే తప్ప ఈ సత్యాన్ని గ్రహించలేం. ఆంగ్లకవిత్వాన్ని, బెంగాలీ, అస్సామీ, ఒడియా, పంజాబీ, కన్నడం, త మిళం, మలయాళం లాంటి భారతీయ భాషల కవిత్వ ఆంగ్లానువాదాలనూ ఉన్నత స్థాయి పత్రికల్లో చదవడం ద్వారా ఈ ఉటంకింపు లోని సత్యాన్ని రూఢి చేసుకోవచ్చు. ఆ పత్రికల్లో తెలుగు కవితల ఆంగ్లానువాదాలు అత్యంత అరుదుగా అచ్చవుతాయి. కాబట్టి జాతీయ, అంతర్జాతీయ స్థాయి కవిత్వాన్ని చదవడమే కాకుండా దాన్ని జాగ్రత్తగా పరిశీలించాలన్న మాట. లేకపోతే ఆ భాషల కవిత్వంలోని కొత్త ధోరణులు మనకు పరిచయం కావు. వాటిని చదివితే తప్ప, కవిత్వాన్ని ఇట్లా కూడా రాయొచ్చా అని విస్తుపోయే అవకాశం ఎక్కడినుంచి వస్తుంది!? ఏదైతే మన మస్తిష్కానికి తెలియదో, దాన్ని మన కళ్లు దర్శించలేవు అన్నాడొక మహానుభావుడు. కొత్త రీతులతో పరిచయం మనం కూడా కొత్తపుంతలు తొక్కేలా చేసి, ప్రయోజనాన్ని చేకూర్చుతుంది. 'పద్ధతులను/ధోరణులను' అనుసరిస్తూ రాసినంత మాత్రాన ఎవరి రచనలైనా కాపీ రచనలు అయిపోవు. తెలుగు కవిత్వపు స్థాయి ఇతర భాషల్లో కన్న తక్కువగా ఉన్నదని అనడం లేదు. వస్తువైవిధ్యం, శిల్ప వైవిధ్యం పెరగాలనేదే ఇక్కడ చెప్పదల్చుకున్న ముఖ్య ఉద్దేశం. ఎప్పుడైతే సామాజికత, సామాజిక ప్రయోజనం, సామాజిక స్పృహ కవిత్వంలో తప్పనిసరిగా ఉండవలసిన అంశాలు అనే అభిప్రాయాన్ని స్థిరపరచుకుంటామో, అప్పుడే మన కవిత్వంలో వస్తువులు సగానికి పైగా అదృశ్యమవుతాయి. అదేవిధంగా ప్రేమ, బాల్యం, అమ్మ, నాన్న, పుట్టిన ఊరు వీటి గురించే పదేపదే రాయడం వల్ల అవి అరిగిపోయిన వస్తువులుగా మారిపోతాయి.. మారిపోయాయి కూడా. సామాజికతను కలిగిన వస్తువులతో కవిత్వం రాయడం మంచిదే కానీ, తక్కినవి తప్పకుండా నిరసించదగినవి అని అనలేం కదా! కాబట్టి, అన్నిరకాల అంశాలనూ స్వీకరించగల దృక్పథాన్ని అలవర్చుకుంటే, కవిత్వంలో వస్తువైవిధ్యం పెరుగుతుంది. ఒకే వస్తువును తీసుకుని కవితలు రాయడమనేది సాధారణంగా జరగదు కానీ, 'ఒకే రకానికి చెందిన' వస్తువులను తీసుకుని రాయడం ఇప్పుడు తరచుగా జరుగుతున్నది. పర్సనల్ కవిత్వం, కంప్లయింట్ కవిత్వం, టెంప్లేట్ కవిత్వం పుంఖానుపుంఖాలుగా వెలువడుతున్నాయి. రాయడానికి ఈ ప్రపంచంలో కొన్ని వందల వస్తువులున్నా అవే అవే అంశాలను మళ్లీ మళ్లీ ఎంచుకోవడం సాధారణమైపోయింది. పాత అంశాలనే వస్తువులుగా స్వీకరించినా శైలిలో గాని, శిల్పంలో గాని ఏదైనా కొత్తదనాన్ని ప్రవేశపెడితే, అది కొంతవరకు నయం. అలా కానిపక్షంలో కొంతకాలం తర్వాత మన కవిత్వంలో మొనాటనీ (ఏకరూపత తాలూకు విసుగు) ఏర్పడుతుంది. శిల్పంలో విశిష్టతను సాధించడం కష్టమైన పని. కానీ, శ్రేష్ఠమైన శిల్పం వల్లనే కవిత్వానికి గరిమ సిద్ధిస్తుంది. ఒక వ్యక్తిని కవిగా చేసేది శిల్పమే. శిల్పశ్రేష్ఠత ప్రతిభకు నిదర్శనం అన్నది వివాదరహితమైన విషయం. మంచి వస్తువును స్వీకరించేందుకు ప్రతిభ అవసరం లేదని కూడా చెప్పవచ్చు. మంచి వస్తువును ఎంచుకుని దాన్ని సమర్థవంతంగా నిర్వహించడంలో ప్రతిభ ఉంటుంది కానీ, కేవలం వస్తువును ఎంపిక చేసుకోవడంలోనే ఉండదు. కవిత్వం కోసం మంచి వస్తువులను స్వీకరిస్తే అది కవిని 'మంచి వ్యక్తి'గా, లేదా అభ్యుదయ వ్యక్తిగా నిలబెట్టే అవకాశముంది. శిల్పం చాలా ముఖ్యమైనదని చెప్పినంత మాత్రాన వస్తువును చిన్నచూపు చూసే అవసరం లేదు. వస్తువు, శిల్పం రెండూ బాగుండాలి. కానీ, మనం అనుకునేవే మంచి వస్తువులు కానవసరం లేదని గ్రహించాలి. కళ, శిల్పం అనే మాటలు ఇవాళ తిట్టుపదాలైపోయి, వస్తువు, సామాజికతలు అధిక అభిమానాన్ని చూరగొంటున్నాయి. ఒకవేళ సామాజికత అవసరం అని చెప్పినా, అది ఒకే రకమైనదిగా ఎందుకుండాలి? బడుగు జీవుల మీద సహానుభూతితో రాయడం, సంపన్నులనూ దోపిడీదారులనూ విమర్శిస్తూ, నిరసిస్తూ రాయడం, లోకంలోని అన్యాయాలను అపసవ్యతలను చీల్చి చెండాడటం వీటిని మాత్రమే సామాజికతతో కూడిన రచనా విధానాలుగా పరిగణించాలా? సమాజంతో సంబంధం కలిగి ఉన్న మరెన్నో ఇతర విషయాలను కవితా వస్తువులుగా ఎన్నుకుంటే, సామాజికతను చొప్పించడంతో పాటు వైవిధ్యాన్ని చూపినవాళ్లమవుతాం. ఉదాహరణకు, ఏనుగు నరసింహారెడ్డి రాసిన 'గాయపడ్డాకే' అనే కవితను పరిశీలిద్దాం. అందులోని కొన్ని పంక్తులను ఇక్కడ ఇస్తున్నాను.

**చదవండి:** దారిలో నడుస్తుంటే 'చక్కగా నడవరాదా' అంటారొకరువాహనం మీద పోతుంటే డ్రైవింగ్ ఎక్కడ నేర్చుకున్నావంటారొకరు ఏదైనా వస్తువు ధర అడుగుతుంటే నీకు బేరం చేయడం వచ్చా అని దెప్పిపొడుస్తుంది ఆవిడ అన్ని చురకత్తుల్ని తప్పించుకోవాలనుకుంటాను చివరికి గాయపడ్డాకే ఇల్లు చేరుకుంటాను ఈ కవితలో సామాజికత లేదని చెప్పగలమా? ఇటువంటి కవితలు మరెన్నో కూడా మన సాహిత్యంలో ఉంటాయి. దీన్ని కేవలం ఒక శాంపిల్గా చూపిస్తున్నాను. కవిత్వంలో సామాజికత లేనంత మాత్రాన కవిత్వ ఊహలోని విశిష్టతను, వినూత్నత్వాన్ని ఇష్టపడకూడదా? ఏ కొత్తదనమూ లేని, అరిగిపోయిన వస్తువులతో రాసిన కవిత్వాన్ని అభిమానిస్తాం కానీ, కల్పనలో వైవిధ్యాన్ని చూపించే కవితలను సామాజికత లేదనే నెపంతో తిరస్కరిస్తాం చిత్రంగా! కేవలం నవ్యత కారణంగానైనా అటువంటి కవిత్వాన్ని అభినందించవచ్చు. శంభు ఆర్ రాసిన ఆంగ్ల కవితకు తెలుగు అనువాదంలోని ఒక భాగాన్ని ఇస్తున్నాను. చదివి, వస్తువులోని %ఋుతీఅవ్ఎ% ని ఆనందించండి. ఫుట్ పాత్ మీదనుండి రోడ్డుమీదికి అడుగు వేస్తూ, పెద్ద వానచినుకులను సామూహిక ఆత్మహత్యల నుండి రక్షించేందుకు నా గొడుగును విప్పుతాను ఆభిజాత్యం అతిగా వున్న చినుకులు పైన మెరిసే లోహపు శలాక మొనమీద దూకి తమను తాము అంతమొందించుకుంటాయి మిగతావి టప్పుమని మెత్తని శబ్దం చేస్తూ నల్లని గుడ్డమీద పడుతై సామాజికత అనే విషయాన్ని పక్కనపెట్టి చూస్తే, (లాగా)ను వస్తువు చేసుకుని ఆంగ్ల కవితను రాశాడొకాయన! అదేవిధంగా మరి అనేది ఒక ఆంగ్లకథకు శీర్షిక. నిజానికి ఈ రెండు ఆత్మాశ్రయ రచనలు కావు. సమాజపు పోకడలతో పరోక్షమైన సంబంధం కలిగి ఉన్నవే. అనే ప్రశ్నను ఇతివృత్తం చేసుకొని కథను అల్లడం ఎంత అపురూపమైన విషయం! ఈ కవిత, కథలు జాతీయ స్థాయిని కలిగిన ప్రసిద్ధ పత్రికల్లో వచ్చాయి. ఇట్లా అరుదైన చిన్న అంశాలను వస్తువులుగా, ఇతివృత్తాలుగా చేసుకుని వాటి చుట్టూ మంచి శిల్పాన్ని అల్లుతూ రచనలు చేయడం వస్తువైవిధ్యానికి, శిల్పవైవిధ్యానికి తోడ్పడుతుంది. అయితే, అలా రాయడం వల్ల సమాజానికి ఏం ప్రయోజనం చేకూరుతుంది, అనే ఒక ప్రశ్న తలెత్తుతుంది ఇక్కడ. సమాజానికి పెద్దమొత్తంలో చేకూరకపోయినా సాహిత్యానికి చేకూరుతుంది కదా అంటే, అది వృథా అనేవాళ్లుంటారు మనలో చాలా మంది. అంటే ఒకే పద్ధతిలో డైరెక్ట్గా రాసినవే మంచివి అని అర్థం. ఇట్లాంటి వైఖరి వలన తెలుగు కవిత్వంలో వస్తుశిల్పాల వైవిధ్యం కొరవడుతున్నది. ఒకే వస్తువును తీసుకుని కవితలు రాయడమనేది సాధారణంగా జరగదు కానీ, 'ఒకే రకానికి చెందిన' వస్తువులను తీసుకుని రాయడం ఇప్పుడు తరచుగా జరుగుతున్నది. పర్సనల్ కవిత్వం, కంప్లయింట్ కవిత్వం, టెంప్లేట్ కవిత్వం పుంఖానుపుంఖాలుగా వెలువడుతున్నాయి. రాయడానికి ఈ ప్రపంచంలో కొన్ని వందల వస్తువులున్నా అవే అవే అంశాలను మళ్లీ మళ్లీ ఎంచుకోవడం సాధారణమైపోయింది.

# సింధు గంగా.. రెండింటిలో ఏ నది పెద్దది?

పహల్గామ్లో ఉగ్రవాద దాడి తర్వాత సింధు జల ఒప్పందాన్ని నిలిపివేయాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయం నుండి, సింధు నది వార్తల్లో నిలిచింది. దాదాపు 3000 కిలోమీటర్ల పొడవున్న ఈ నదిని పాకిస్తాన్ జీవనాధారంగా పరిగణిస్తారు. గంగా నదిని భారతదేశం జీవనాధారంగా పరిగణిస్తున్నట్లే.. కోట్ల విలువైన వ్యాపారం సింధు నది నీటితోనే నడుస్తుంది. సింధు - గంగా నది రెండింటిలో ఏ నది పెద్దది? ఏ నది నీరు ఎక్కువగా ప్రవహిస్తుంది? రెండు నదుల గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలను తెలుసుకుందాం. సింధు - గంగా.. రెండు నదులు హిమాలయాల ఒడి నుంచే ఉద్భవించాయి. కానీ వాటి దిశలు మాత్రం పూర్తి భిన్నంగా ఉంటాయి. నదుల విభజనలాగే దేశాలు కూడా విడిపోయాయి. కానీ కోట్లాది మంది ప్రజలు ఈ రెండు నదుల నీటిపై ఆధారపడి ఉన్నారు.

సింధు - గంగా.. రెండు నదులు హిమాలయాల ఒడి నుంచే ఉద్భవించాయి. కానీ వాటి దిశలు మాత్రం పూర్తి భిన్నంగా ఉంటాయి. నదుల విభజనలాగే దేశాలు కూడా విడిపోయాయి. కానీ కోట్లాది మంది ప్రజలు ఈ రెండు నదుల నీటిపై ఆధారపడి ఉన్నారు.

1 / 6

సింధు నది దాని మూలమైన చైనాలోని బోఖర్ చు హిమానీనదం నుంచి అరేబియా సముద్రం వరకు 3180 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. సింధు నది సెకనుకు సగటున 6000 నుండి 7000 క్యూబిక్ మీటర్ల నీటిని (క్యూసెక్స్) తనతో ప్రయాణంలో తీసుకువెళుతుంది.

సింధు నది దాని మూలమైన చైనాలోని బోఖర్ చు హిమానీనదం నుంచి అరేబియా సముద్రం వరకు 3180 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. సింధు నది సెకనుకు సగటున 6000 నుండి 7000 క్యూబిక్ మీటర్ల నీటిని (క్యూసెక్స్) తనతో ప్రయాణంలో తీసుకువెళుతుంది.



2 / 6

గంగా నది తన జన్మస్థలమైన గంగోత్రి హిమానీనదం నుంచి బంగాళాఖాతం వరకు 2,252 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుంది. గంగా నది సెకనుకు సగటున 12,000 నుండి 16,000 క్యూబిక్ మీటర్ల నీటిని తనతో పాటు బంగాళాఖాతం వైపుగా తీసుకువెళు తుంది. భారతదేశంలో సింధు నది 710 కిలోమీటర్ల దూరంలో మాత్రమే ఉన్నందున గంగా నది సింధు కంటే పెద్దదిగా పరిగణించడం జరిగింది.

గంగా నది తన జన్మస్థలమైన గంగోత్రి హిమానీనదం నుంచి బంగాళాఖాతం వరకు 2,252 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుంది. గంగా నది సెకనుకు సగటున 12,000 నుండి 16,000 క్యూబిక్ మీటర్ల నీటిని తనతో పాటు బంగాళాఖాతం వైపుగా తీసుకువెళు తుంది. భారతదేశంలో సింధు నది 710 కిలోమీటర్ల దూరంలో మాత్రమే ఉన్నందున గంగా నది సింధు కంటే పెద్దదిగా పరిగణించడం జరిగింది.

3 / 6

సింధు నది టిబెట్ (చైనా) నుండి ప్రారంభమై భారతదేశంలోకి ప్రవేశిస్తుంది. ఆ తరువాత పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ ద్వారా పాకిస్తాన్లోకి ప్రవేశిస్తుంది. సింధు నది అతిపెద్ద భాగం ఇక్కడ ఉంది. దీని బేసిన్ ప్రాంతం దాదాపు 1.16 మిలియన్ చదరపు కిలోమీటర్లు ఉంటుంది.

సింధు నది టిబెట్ (చైనా) నుండి ప్రారంభమై భారతదేశంలోకి ప్రవేశిస్తుంది. ఆ తరువాత పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ ద్వారా పాకిస్తాన్లోకి ప్రవేశిస్తుంది. సింధు నది అతిపెద్ద భాగం ఇక్కడ ఉంది. దీని బేసిన్ ప్రాంతం దాదాపు 1.16 మిలియన్ చదరపు కిలోమీటర్లు ఉంటుంది.

4 / 6

గంగానది భారతదేశంలోని ఉత్తరాఖండ్ పర్వతాల నుంచి ఉద్భవించి ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్ మైదానాల గుండా ప్రవహిస్తుంది. తర్వాత అది బంగ్లాదేశ్లోకి ప్రవేశిస్తుంది. అక్కడ దీనిని పద్మ అని పిలుస్తారు. దీని బేసిన్ ప్రాంతం దాదాపు 1.09 మిలియన్ చదరపు కిలోమీటర్లు.

గంగానది భారతదేశంలోని ఉత్తరాఖండ్ పర్వతాల నుంచి ఉద్భవించి ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్ మైదానాల గుండా ప్రవహిస్తుంది. తర్వాత అది బంగ్లాదేశ్లోకి ప్రవేశిస్తుంది. అక్కడ దీనిని పద్మ అని పిలుస్తారు. దీని బేసిన్ ప్రాంతం దాదాపు 1.09 మిలియన్ చదరపు కిలోమీటర్లు.

5 / 6

గంగా నది ప్రధాన ఉపనదులలో యమునా, ఘఘ్రా, కోసి, గండక్, సన్, చంబల్ ఉన్నాయి. సింధు నదికి ప్రధాన ఉపనదులు చీనాబ్, సట్లెజ్, బియాస్, రావి నదులు ఉన్నాయి. భారత్ - పాకిస్తాన్లలో దాదాపు 30 కోట్ల మంది సింధు నదీ పరీవాహక ప్రాంతంపై, భారతదేశం- బంగ్లాదేశ్లలో దాదాపు 40 కోట్ల మంది గంగా నదీ పరీవాహక ప్రాంతంపై ఆధారపడి ఉన్నారు.

గంగా నది ప్రధాన ఉపనదులలో యమునా, ఘఘ్రా, కోసి, గండక్, సన్, చంబల్ ఉన్నాయి. సింధు నదికి ప్రధాన ఉపనదులు చీనాబ్, సట్లెజ్, బియాస్, రావి నదులు ఉన్నాయి. భారత్ - పాకిస్తాన్లలో దాదాపు 30 కోట్ల మంది సింధు నదీ పరీవాహక ప్రాంతంపై, భారతదేశం- బంగ్లాదేశ్లలో దాదాపు 40 కోట్ల మంది గంగా నదీ పరీవాహక ప్రాంతంపై ఆధారపడి ఉన్నారు.

## కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో
# పాత వస్తువుల వేలం విజయవంతం






**కరీంనగర్,ఏప్రిల్28.అక్షర టైమ్స్:** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లోని వివిధ విభాగాలకు చెందిన ఉపయోగించబడిన మరియు పాత వస్తువుల వేలం సోమవారం ఉదయం 10:00 గంటలకు కరీంనగర్ సిటీ ట్రైనింగ్ సెంటర్‌లో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ వేలం ద్వారా మొత్తం ? 4,41,100 ఆదాయం సమకూరిందని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు. వేలంలో వివిధ రకాలకు చెందిన మొత్తం 7 లాట్లను ఉంచగా, వాటికి మంచి స్పందన లభించింది. పాత ఫర్నిచర్ మరియు ఇతర పనికిరాని వస్తువులను కొనుగోలు చేయడానికి పలువురు ఆసక్తి చూపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, వేలం ప్రక్రియ పారదర్శకంగా జరిగిందని, వచ్చిన ఆదాయాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం జమ చేస్తామని వెల్లడించారు. ఈ వేలం విజయవంతం కావడానికి సహకరించిన సిబ్బందిని ఆయన అభినందించారు.

## ఆఖిల భారతీయ స్వర్ణకార సంఘ్ కు ఎన్నికైన పూర్ణాచారి,రవీంద్ర చారి



**కరీంనగర్,ఏప్రిల్28.అక్షర టైమ్స్:** బీహార్ రాష్ట్రంలోని బుద్ధగయలో ఆదివారం జరిగిన అఖిల భారతీయ స్వర్ణకార్ సంఘ్ జాతీయ శాఖ అధ్యక్షులు యశ్పాల్ చౌహన్ అధ్యక్షతన ప్రధాన కార్యదర్శి రవివర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి పధాధికారులచే ప్రమాణ స్వీకారమహోత్సవం లో స్వర్ణకార సంఘం సౌత్ ఇండియా ఇన్చార్జి జల్లపల్లి పెంటయ్య చారి సమక్షంలో రాష్ట్ర స్వర్ణకార సంఘం అధ్యక్షులు వింజమూరి రాఘవాచారి , ప్రధాన కార్యదర్శి చేపూరి వెంకటస్వామి ప్రతిపాదనలో ఉమ్మడి జిల్లా నుండి బ్రహ్మశ్రీ కందుకూరి పూర్ణాచారి జాయింట్ సెక్రెటరీ గా, బ్రహ్మశ్రీ శ్రీరామోజు రవీంద్ర చారి జాతీయ మెంబర్ గా ఎన్నికయ్యారు. వీరందరికీ నియమాక పత్రం అందించి , ప్రమాణస్వీకారం చేయించడం జరిగిందని ఇంచార్జి పెంటయ్యా చారి తెలిపారు. వీరి ఎంపిక పట్ల ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్వర్ణకార సంఘ బాధ్యులు, విశ్వబ్రాహ్మణ సంఘం బాధ్యులు హర్షం వ్యక్తం చేశారు..

## తూము సుశీలమ్మకు ఘన నివాళులర్పించిన డాక్టర్ వాసిరెడ్డి రామనాథం



**బోనకల్,ఏప్రిల్28.అక్షర టైమ్స్:** మండల పరిధిలోని రాయన్నపేట గ్రామానికి చెందిన అమర జీవి తూము ప్రకాష్ రావు సతీమణి సిపిఐ నాయకురాలు రాయన్నపేట మాజీ సర్పంచ్ తూము సుశీలమ్మ సోమవారం స్వర్గస్తులైనారు. తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ జిల్లా కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం సుశీలమ్మ భౌతికయాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాప సానుభూతి తెలిపారు. వారి వెంట మండల కన్వీనర్ రావుట్ల సత్యనారాయణ కార్యదర్శి మరీదు బరకయ్య గ్రామ నాయకులు తూము పురుషోత్తం, పారా వెంకటేశ్వరరావు, మందా నరేందర్, తోటకూర వెంకటేశ్వరరావు తదితరులున్నారు.


## చదువుల తల్లి గౌతమికి 25 వేల రూపాయల ఆర్థిక సహాయం

– దృఢ సంకల్పంతో లక్ష్యాన్ని సాధించాలి మన్నేపల్లి సత్యనారాయణ



**బోనకల్,ఏప్రిల్28.అక్షర టైమ్స్:** మండల పరిధిలోని రావినూతల గ్రామానికి గ్రామానికి చెందిన చదువుల తల్లి చేబ్రోలు గౌతమికి సోమవారం ఖమ్మంలో శ్రీనగర్ కాలనీ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేబ్రోలు గౌతమికి 25 వేల రూపాయల నగదును బహుమతిగా అందజేసారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ... ఇంటర్ మొదటి సంవత్సరం తన తల్లిదండ్రులు నెలల వ్యవధిలో మృతి చెందినప్పటికీ మనసులో ఎంత విషాదకరమైన బాధ ఉన్నప్పటికీ బాధలన్నీ అధిగమించి విద్యారంగమే జీవితానికి దిక్సూచిగా అనుకుని క్రమశిక్షణతో చదివి తెలంగాణ రాష్ట్రంలో రెండవ ర్యాంకు సాధించి ఎంతో మంది విద్యార్థులకు ఆదర్శంగా గౌతమి నిలిచిందని వారు అభినందించారు. రాబోవు రోజుల్లో క్రమశిక్షణతో చదివి దృడ సంకల్పంతో ముందుకు సాగాలని వారు కోరారు. ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిని చేరుకొని సమాజంలో అత్యున్నత స్థానం పొందాలని గౌతమికి సూచించారు.. ఏ విద్యార్థి అయినా ఈరోజు కష్టపడి చదివితే రేపటి రోజు ఫలితాలు వారి జీవితాన్ని మార్చే విధంగా ఉంటాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో.. మన్నేపల్లి సత్యనారాయణ, వీరయ్య, గోగినేని వెంకటేశ్వర్లు, చిత్తలూరి రామారావు, ప్రసాద్ రెడ్డి, జానయ్య, డాక్టర్ ఎస్ జై సింహ, బోనకల్ మండలం మాజీ జెడ్పిటిసి బానోతు కొండ, గౌతమీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## చిప్పకుర్తి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో వేసవి చిత్ర కళా తరగతులు ప్రారంభం..

**మంచిర్యాల,ఏప్రిల్28.అక్షరటైమ్స్:** మంచిర్యాల జిల్లా కేంద్రంగా ప్రముఖ చిత్రకారుడు మరియు ఆర్ట్ టీచర్ చిప్పకుర్తి శ్రీనివాస్ బిఎఫ్ఏ నెలకొల్పిన చిత్రకళా శిక్షణ సంస్థ చిప్పకుర్తి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో వేసవి సెలవుల్లో చిన్నారులకు చిత్ర కళలో మెళకువలు నేర్పించే దిశగా చిత్ర కళా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు... ఈ తరగతులు మే నెల 1వ తేదీ నుండి 30 తేదీ వరకు. కొనసాగే ఈ తరగతుల్లో డ్రాయింగ్, పెయింటింగ్, క్రాఫ్ట్ వర్క్, తయారీ ఇలా అనేక వర్క్ లో శిక్షణ ఇస్తూ కావలసిన డ్రాయింగ్ సామాగ్రి అందిస్తామని అన్నారు. పిల్లలలో దాగి ఉన్న కళను గుర్తించి ప్రోత్సహించాలని పిల్లల తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు.వేసవి సెలవులను సద్వినియోగము చేసుకునే విధంగా మే ఒకటవ తేదీ నుండి మంచిర్యాల బస్ స్టాండ్ సమీపంలో గల వివేకవర్ధిని డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్నట్టు సంస్థ డైరెక్టర్ చిప్పకుర్తి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు... ఇతర వివరాలకు 9908149591 లో సంప్రదించాలని తెలిపారు.

## శ్రీజ చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమంలో ముందుంటుంది

శ్రీజా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బొల్లా నాగరాజు



**మంచిర్యాల,ఏప్రిల్28.అక్షరటైమ్స్:** పేద ప్రజలకి సేవ చేయడమే ధ్యేయంగా మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా శ్రీజ చారిటబుల్ ట్రస్ట్ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆ సంస్థ చైర్మన్ బొల్లా నాగరాజు అన్నారు సోమవారం రోజున జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ హాస్పటల్ ముందు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీజ చారిటబుల్ ట్రస్ట్ పేద ప్రజలకు సేవ చేయడంలో ముందుంటుందని తెలియజేశారు ఎవరికీ ఏ అవసరమున్న నేరుగా శ్రీజ చారిటబుల్ ట్రస్ట్ ని సంప్రదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో శ్రీజా చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు

# ఒక ప్రాంతీయ పార్టీగా ప్రతిపక్షంలో ఇంత పెద్ద ఎత్తున రజతోత్సవ వేడుకలను దేశ చరిత్రలోనే జరపడం బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ ఘనతే




**కరీంనగర్,ఏప్రిల్28.అక్షర టైమ్స్:** బిఆర్ఎస్ పార్టీ వెనుక ప్రజల ఉన్నారడానికి నిదర్శనమే నిన్నటి సభ నిన్నటి సభను చూసి ప్రభుత్వం ఉలిక్కిపడింది ప్రభుత్వం పోలీసులతో అడుగడుగున ఆటంకాలు కలిగించినా...తెలంగాణ కుంభమేళాల, సమ్మక్క సారక్క జాతరల సభ నిర్వహించుకున్నాం. పెద్ద ఎత్తున కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుంచి తరలివచ్చిన ప్రతి ఒక్క బి ఆర్ ఎస్ కార్యకర్తకు, మరియు ప్రజలకు ధన్యవాదాలుకరీంనగర్ ఎమ్మెల్యే గంగుల నివాసంలో సోమవారం రోజున మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ మాజీ శాసనసభ్యులు సుంకె రవిశంకర్ ల తో కలిసి మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల మాట్లాడుతూ... ఒక ప్రాంతీయ పార్టీ ఇలాగ ప్రతిపక్షంలో ఉండి కూడా ఇంత పెద్ద ఎత్తున రజితోత్సవ వేడుకలను దేశ చరిత్రలోనే గొప్పగా లక్షలాది మందితో సభను నిర్వహించడం తెలంగాణ రాష్ట్ర సాధకులు కేసీఆర్ కే దక్కిందన్నారు. రజితోత్సవ సభను చూసి ప్రభుత్వం ఉలిక్కిపాటుకు గురైందన్నారు. ప్రైవేటు పాఠశాలల యజమాన్యానికి ఆర్టిఏ ద్వారా మెసేజ్ లుపంపి సభ కు బస్సులు పంపకుండా ప్రభుత్వం అడ్డుకుందని, అయినా కూడా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వానికి భయపడకుండా బస్సులు పంపారని, వారికి బిఆర్ఎస్ పార్టీ పైన ఉన్న అభిమానమే ఇందుకు నిదర్శనం అన్నారు. తెలంగాణ ఇచ్చింది సోనియా గాంధీ కాంగ్రెస్ పార్టీ అని నిన్న మీడియా సమావేశంలో మాట్లాడిన మంత్రులు ఒక్కరు కూడా తెలంగాణ ఉద్యమ సమయంలో పాల్గొనలేదని, ఉద్యమ సమయంలో వారు ఇతర పార్టీలో ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ దయాదాక్షిన్యాల మీద రాలేదని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజలు పోరాడి, తెలంగాణ సాధించుకున్నామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలపైన ప్రభుత్వం దృష్టి పెట్టాలని టిఆర్ఎస్ పార్టీ పైన కాదని హితవు పలికారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై మంత్రులు గ్రామాల్లోసభలు పెట్టే దమ్ముందా అని సవాల్ విసిరారు. చాతనైతే ఇదే ఎల్కతుర్తిలో మా సభకు వచ్చిన జనంలో సగం మందితో సభ పెట్టే ధైర్యం ఉందా అని సవాల్ విసిరారు. ప్రజలు ప్రభుత్వం పై నమ్మకం కోల్పోయారని వారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. ఈ సభ కేవలం నాంది మాత్రమేనని ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే ఉవ్వెత్తున ఎగిసిపడి, పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి రజతోత్సవ వేడుకలకు భారీగా తరలివచ్చిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, నగర బి ఆర్ ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్, కరీంనగర్ ఫ్యాక్స్ చైర్మన్ పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ గౌడ్, ఏనుగు రవీందర్ రెడ్డి, కొత్తపెల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ రుద్రరాజు, మాజీ ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్ రావు, మాజీ కార్పొరేటర్లు, గందె మహేష్, బోనాల శ్రీకాంత్, బండారి వేణు, నాంపల్లి శ్రీనివాస్, మర్రి సతీష్ నాయకులు గంగాధర చందు, నవాజ్ హుస్సేన్, శ్రీనివాస్ రెడ్డి, లు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న బోనకల్ మాజీ వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్



– మతిస్థిమితం లేని వృద్దురాలను వృద్ధాశ్రమంకు తరలించిన గుగులోతు రమేష్

– తన జీవితాన్నే ప్రజా సేవకు అంకితం చేసిన గుగులోతు రమేష్

**బోనకల్,ఏప్రిల్28.అక్షర టైమ్స్:** గత 15 రోజులుగా ఒక మతిస్థిమితం లేని వృద్ధ మహిళ ఒరిస్సా నుండి బోనకల్ మండల కేంద్రానికి చేరుకొని ఆ వీధి ఈ వీధి తిరుగుగుకుంటూ మండల కేంద్రంలో గల తీగల శ్రీదేవి అనే మహిళ కూల్ డ్రింక్ షాప్ దగ్గర కు చేరుకొని జీవనం కొనసాగిస్తుంది.. ఆమెకు సరిగ మతిస్థిమితం లేకపోవడంతో సమయానికి భోజనం పెట్టేవారు లేక కనీసం నిరంధించేవారు లేక ఇబ్బంది పడుతుంటే కూల్ డ్రింక్ షాప్ యజమాని తీగల శ్రీదేవి బోనకల్లు గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్ కు సమాచారం అందించింది. రమేష్ తక్షణమే స్పందించి అక్కడకు వెళ్లి వృద్ధ మహిళకు భోజన సదుపాయాలు అందించి. ఆమె సమాచారం బోనకల్ ఎస్సై మధు బాబుకు విషయం తెలియజేసి స్థానికంగా ఉన్న వృద్ధుల వృద్ధాశ్రమంలోకి మతిస్థిమితం లేని వృద్దురాలను తరలించి ఆమె గురించి వృద్ధాశ్రమం నిర్వాహకులతో మాట్లాడి రమేష్ మానవత్వం చాటుకున్నారు. ఆ మతిస్థిమితం లేని వృద్ధ మహిళా ఉన్నట్లు కొంతమంది అధికారులకు తెలియజేసిన కూడా వారు పట్టించుకోలేదని స్థానికులు తెలిపారు. రమేష్ కి తెలిసిన వెంటనే స్పందించి ఆ మహిళలకు సహాయం చేయడంతో స్థానికులు గుగులోతు రమేష్ ను అభినందించారు.

**తన జీవితాన్నే ప్రజా సేవకు అంకితం చేసిన గుగులోతు రమేష్** : గుగులోతు రమేష్ బోనకల్ గ్రామంలో ఎవరు ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ ప్రతి ఒక్కరిని కుటుంబ సభ్యులుగా పలకరిస్తూ... రోడ్డుమీద ఎవరు నడిచి వెళ్తున్న వారిని తన మోటారు వాహనంపై ఇంటిదగ్గర దిగబెడుతూ సహాయ సహకారాలు అందిస్తూ బోనకల్ గ్రామంలో అందరి నోట్లో నాలుకల మెసులుకుంటూ ఉంటుంటాడు. తాను చిన్నతనం నుండి గ్రామంలో అందరికీ సహాయం చేస్తున్నడంతో గత ఎన్నికలలో ఎంపీటీసీగా నిల్చని బోనకల్ మండలంలో అందరికంటే అత్యధిక మెజారిటీతో గెలుపొందిన విషయం అందరికీ తెలిసిందే. తన కుటుంబంలో భార్య ఇద్దరు పిల్లలు ఉన్నప్పటికీ... గ్రామంలో ప్రతి ఒక్కరిని తన కుటుంబ సభ్యుడిగా అనుకుంటూ సహాయ సహకారాలు అందిస్తూ ఉంటారు. ఆర్థికంగా నిరుపేద కుటుంబానికి చెందిన రమేష్ తనకు వీలైన సహాయ సహకారాలు అందిస్తూ గ్రామంలో అందరి మన్ననలు పొందుతూ ఉంటారు.

# కర్రిగుట్టలో కొనసాగుతున్న వైమానిక బాంబుదాడులు ఎన్కౌంటర్లు మానవహననాన్ని వెంటనే ఆపాలి : న్యూ డెమోక్రసీ డిమాండ్



**బోనకల్,ఏప్రిల్28.అక్షర టైమ్స్:** సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆపరేషన్ కగార్ నిలుపుదల చేయాలని మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపి శాంతియుత వాతావరణం నెలకొల్పాలని కోరుతూ లక్ష్మీపురం గ్రామంలో జరిగిన నిరసన కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.గిరి మాట్లాడుతూ తెలంగాణ చతిస్గడ్ రాష్ట్రాల సరిహద్దు లో ఉన్న కర్రిగుట్టలో గత ఏడు రోజుల నుండి 25 వేల మంది కూడిన భద్రత దళాలు పోలీసులు కలిసి కొనసాగుస్తున్న దారుణ మారణకాండను వెంటనే ఆపాలని డిమాండ్ చేస్తున్నాం కర్రిగుట్టలో నక్సలైట్లు ఉన్నారని తెలిసి భద్రత దళాలు ఎన్కౌంటర్ పేరుతో హత్యలు చేస్తున్నారు ఇది దారుణమైన విషయం,ఆయుధాలు కలిగి ఉన్నంత మాత్రాన ఎన్కౌంటర్ హత్యలుచేస్తామంటే కుదరదని అందుకు భారత రాజ్యాంగం కూడా అందుకు ఒప్పుకోదని ఆ రాజ్యాంగం పరంగా శిక్షించాల్సి ఉంటుందని అన్నారు గత వారం రోజుల నుండి కర్రిగుట్టల చుట్టూ ఉన్న గ్రామాలు ప్రజలు పనులు లేక ఇబ్బందులు పడుతూ నిర్బంధ నీడలో కాలం గడుపుతున్నారు సుమారు అయిదారు గ్రామాల నుండి భద్రత దళాలు చాలామందినీ పట్టుకొని పోయినట్టు తెలుస్తుంది వారందరినీ వెంటనే విడుదల చేయాలని వారిపై ఏమన్నా కేసులు ఉంటే చట్టపరంగా కోర్టులో హాజరు పరచాలని కోరుతున్నాం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆపరేషన్ కగార్ పేరుతో ప్రజలపై సాగిస్తున్న దాడులు మరియు ముఖ్యంగా దండకారణ్యంలో ఆదివాసి ప్రజలపై సాగిస్తున్న యుద్ధాన్ని నిలుపుదల చేయాలని ప్రజలు జీవించే హక్కును కాపాడాలని మావోయిస్టు శాంతి చర్చలు జరిపి హింసను నివారించాలని కోరుతున్నాం కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాలు కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని వారికి ఆప్రాంతంలో అపారంగా ఉన్న ఖనిజ సంపదను కట్ట పెట్టేందుకే ఈ దారుణ మారణకాండకు దిగుతున్నారు తప్ప మరొకటి కాదని ఇప్పటికే మైనింగ్ కంపెనీలతో పదుల సంఖ్యలోఎం ఓ యు లు కుదిరించుకున్నారని ఆయన అన్నారు కర్రిగుట్టలో మోహరించి ఉన్న భద్రత దళాలను వెంటనే వెనకకు రప్పించాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో రామారావు వెంకటేశ్వర్లు జానకమ్మ సైదమ్మ గోవిందరావు శ్రీనివాసరావు లక్ష్మయ్య నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సుశీలమ్మకు సిపిఐ ఘన నివాళి

– నివాలర్పించిన సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం.

– నివాలర్పించిన పలు రాజకీయ పార్టీల నాయకులు, ప్రముఖులు.





**బోనకల్,ఏప్రిల్.అక్షర టైమ్స్:** సిపిఐ సీనియర్ నాయకులు అమరజీవి తూము ప్రకాశ రావు సతీమణి, రాయన్నపేట మాజీ సర్పంచ్, సిపిఐ నాయకురాలు తూము సుశీలమ్మ (85) అనారోగ్యంతో సోమవారం ఉదయం మృతి చెందారు. మృత దేహాన్ని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్, కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు, తాటి వెంకటేశ్వరావు, ఏనుగు వెంకటేశ్వరరావు, యర్రా బాబు, బెజవాడ రవి, మందడపు రాణి, తోట రామాంజనేయులు, యంగల ఆనందరావు,పోటు కళావతి, తాటి నిర్మల తదితరులు పార్టీ పతకాన్ని కప్పి, పూలమాలలతో నివాళులు అర్పించారు. మృతురాలికి కుమారుడు, ఇద్దరూ కుమార్తెలు ఉన్నారు. కుమారుడు సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, అల్లుళ్ళు బత్తినేని నాగప్రసాదరావు, పారా శ్రీనివాసరావు, కూతుళ్ళు బత్తినేని నీరజ, పారా వనజలు. మనవళ్ళు ప్రముఖ ఎన్ఆర్ఐలు బత్తినేని ప్రకాష్, బత్తినేనీ రాకేష్, తూము ప్రకాష్ లు. సుశీలమ్మకు నివాళులు అర్పించిన వారిలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పోతినేని సుదర్శన్, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం, టిపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లమల వెంకటేశ్వరావు, ప్రముఖ వైద్యులు పారుపల్లి గోర్కీ, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరావు, సిపిఎం మండల కార్యదర్శి కిలారీ సురేష్, కాంగ్రెస్ నాయకులు కరివేద సుధాకర్, ఆత్మ కమిటీ ఛైర్మన్ కర్నాటి రాంకోటేశ్వరావు, మాజీ జడ్పీటీసీ బానోతు కొండా, టిఆర్ఎస్ నాయకులు చావా హన్మంతరావు, పారా ప్రసాద్, సిపిఐ సీనియర్ నాయకులు వల్లెబోయిన జానయ్య, బొమ్మినేని హన్మంతరావు, పారుపల్లి నరసింహా రావు, కొంగర రామారావు, ఏలూరి పూర్ణచంద్రరావు, వల్లెబోయిన వీరభద్రం, తోటపల్లి ఆనందరావు, మడుపల్లి వేంకటేశ్వర్లు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మన్, రజక సంఘం జిల్లా అధ్యక్షులు తమ్మారపు బ్రహ్మయ్య, టీడీపీ మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ, మరీదు బరకయ్య, ఆర్ఎంపిడబ్ల్యుఏఎస్ జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు, ఏఐకెఎస్ మండల అధ్యక్షులు కొంగర భాస్కరరావు, ఎన్ఆర్ఐ పేరెంట్ అసోసియేషన్ సభ్యులు మేదరమెట్ల స్వరూపరాణి, కాంగ్రెస్ జిల్లా మహిళ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, ముస్లిం సంఘం నాయకులు అబ్బాస్, మస్తాన్ సాహెబ్, ఆర్టీసీ సంఘం నాయకులు ఇమామ్ సా , మాజీ సర్పంచ్ మారుపల్లి ప్రేమ్ కుమార్, టి ఆర్ ఎస్ నాయకులు పారా ప్రసాద్, గద్దెల వెంకటేశ్వర్లు, యంగల కనకయ్య, ఉయ్యూరి రాధాకృష్ణ, వల్లేబోయిన కొండలు, పైడిపల్లి సత్యనారాయణ, జంగా రవికుమార్, వారి కుటుంబ సభ్యులు తదితరులు నివాళులు అర్పించారు.




# మంచిర్యాల జర్నలిస్టులకు రాష్ట్రస్థాయి గౌరవం

– మహాత్మ జ్యోతిరావు పూలే జాతీయ ఐకాన్ అవార్డు

– 2025 లభించిన పిల్లి రవికిరణ్, మహమ్మద్ ఖాసీం, జాడ క్రాంతి కుమార్

**మంచిర్యాల,ఏప్రిల్28.అక్షర టైమ్స్:** మంచిర్యాల జిల్లా జర్నలిస్టులు రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందారు. ఆదివారం రాజమండ్రిలో అభిలాష హెల్పింగ్ హ్యాండ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరిగిన మహాత్మ జ్యోతిరావు పూలే జాతీయ ఐకాన్ అవార్డు కార్యక్రమంలో ఉత్తమ జర్నలిస్టుల విభాగంలో రామకృష్ణాపూర్‌కు చెందిన పిల్లి రవికిరణ్ (తెలంగాణ వాణి) మందమర్రి ప్రాంతానికి చెందిన మహమ్మద్ ఖాసీం (ఉదయక్రాంతి), జాడ క్రాంతి కుమార్ (టైమ్స్ అఫ్ వార్త) మహాత్మ జ్యోతిరావు పూలే జాతీయ ఐకాన్ అవార్డు - 2025ను అందుకున్నారు.ప్రజల సమస్యలను, సామాజిక అంశాలను స్పష్టంగా ప్రజల ముందుకు తీసుకురావడంలో చూపిన నిబద్ధతకు గుర్తింపుగా వీరికి అవార్డులు లభించాయి. అవార్డు అందుకున్న సందర్భంగా పలువురు జర్నలిస్టులు, స్నేహితులు, స్థానిక ప్రజలు వీరిని అభినందించారు.ఈ సందర్భంగా అవార్డు పొందిన రవికిరణ్, మహమ్మద్ ఖాసీం, జాడ క్రాంతి కుమార్ మాట్లాడుతూ, “ఈ గౌరవం మాకు మరింత బాధ్యతను పెంచింది. ప్రజల వాస్తవ పరిస్థితులను వెలికి తీసేందుకు, న్యాయంగా సమాచారం అందించేందుకు కృషి చేస్తాం” అని తెలిపారు.ఈ అవార్డులతో మంచిర్యాల జిల్లా జర్నలిస్టులకు రాష్ట్రవ్యాప్తంగా మంచి గుర్తింపు లభించినట్లు పలువురు వ్యాఖ్యానించారు.